# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి 212 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుండి వ్యయప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను శాఖల వారీగా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అంతకు ముందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా గ్రూప్ 3 మరియు గ్రూప్ -4 స్టడీ మెటీరియల్‌ను పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు బిసి సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్‌తో కలిసి ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో...**

**చేవెళ్ళ మే 15, ప్రభాతవార్త :** ప్రజావాణిలో స్వీకరించిన పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ సంబందిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ వివిధ ప్రాంతాల నుండి ప్రజల నుండి సమస్యలను స్వీకరించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అదికారులకు సూచించారు. స్వీకరించిన అర్జిలను నిర్లక్ష్య చేయకుండా పరిశిలించి సమస్యలను పరిష్కరించాలన్నారు.సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినఅధికారులపై చర్యలు తీసకుంటామన్నారు. ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 168 పిర్యాదులను స్వీకరించారు.



ప్రజావాణిలో పిర్యాదులను స్వీకరిస్తున్న రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ




## పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** 2023-24 సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ పాఠశాల యందు 3,5,8వ తరగతుల ప్రవేశం కొరకు గిరిజన బాల,బాలికల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....అభ్యర్థులు వికారాబాద్ జిల్లా వ్యాస్తవులై ఉండాలని అభ్యర్థి యొక్క తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1లక్ష 50వేల లోపు మరియు పట్టణ ప్రాంతాల వారికి 2లక్షల రూపాయలను ఉండాలని ఒక కుటుంబ నుండి ఒక విద్యార్థికి మాత్రమే బెస్ట్ అవైలబుల్ పాఠశాల కింద ప్రవేశం కల్పించబడును అని తెలిపారు.దరఖాస్తులు ఈ నెల 18 నుండి జూన్ 2వరకు వికారాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం లభించును అన్నారు.దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం రూమ్ నెం ఎస్ 3 సెకండ్ ఫ్లోర్ ,కలెక్టర్ కార్యాలయం జూన్ 7న లాటరీ విధానం ద్వారా విద్యార్థుల ఎంపిక జరుపబడతాయని తెలియజేశారు. విద్యార్థులు కులం ఆధాయం ,నివాసం మరియ ఆధార్ కార్డు,పుట్టిన తేది బర్త్ సర్టిఫికెట్ ప్రస్తుతం చదువుచున్న పాఠశాల యొక్క బోనఫైడ్ మరియు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించవలెను అని తెలియజేశారు.

# క్రీడా స్ఫూర్తితోనే ముందుకు సాగాలే : మంత్రి మల్లారెడ్డి



కీసరగుట్టలో క్రీడలను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి



శామీర్‌పేట మండల స్థాయిలో హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్‌లో సిఎం కప్ 2023పోటీలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు

**కీసర మండలంలో...**

**కీసర,మే15,ప్రభాతవార్త:** ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితోనే ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం కీసర మండలంలోని కీసరగుట్ట గురుకుల పాఠశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారి నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో సీఎం కప్ 2023 కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ముందుగా మండల స్థాయిలో మూడు రోజుల పాటు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్,కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారన్నారు.అక్కడ ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు.గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభ ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందని అన్నారు.క్రీడా కారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్‌లు నాయకపు మాధురి,మోర విమల నాగరాజు, కీసరగుట్ట చైర్మన్ తటాకం రమేష్‌శర్మ,మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ,కీసరగుట్ట ట్రస్టు బోర్డు మెంబర్లు మచ్చాని జంగయ్య,రాగుల రమేష్,మండల యూత్ అధ్యక్షులు తటాకం భానుశర్మ,నాయకులు చినింగని బాలరాజు,బన్నీ సుమన్ గోరంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో ...**

**శామీర్‌పేట, మే 15, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండల స్థాయి సిఎం కప్ 2023 క్రీడా పోటీలను హకీంపేట్‌లోని స్పోర్ట్సు స్కూల్ గ్రౌండ్‌లో, మూడుచింతలపల్లి మండల స్థాయి పోటీలను స్థానిక క్రీడాప్రాంగణ స్టేడియంలో సిఎం కప్ 2023పోటీలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పర్యటించి ప్రారంభించారు. సోమవారం ఉదయం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న హకీంపేట్ టిఎస్‌స్పోర్ట్సు స్కూల్ గ్రౌండ్‌లో మంత్రి పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణం స్టేడియంలో ఆటల పోటీలను మంత్రి పాల్గొని ప్రారంభించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని యువత పాల్గొని పోటీలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి మల్లారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వి.హారికమురళీగౌడ్, వైస్‌ఎంపిపి ఎల్లు సుజాత, డిసిఎంఎస్‌వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఎంపిడిఓలు జి.వాణి, వత్సలదేవి, కమిషనర్ జైతురామ్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్, జి.మల్లేశ్‌గౌడ్, ఎంసిపల్లి సర్పంచు జామ్ రవి,శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు చెందిన పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

# పొదుపు ఇన్సూరెన్స్ పేరుతో మహిళలకు కుచ్చుటోపి

**-మోసం చేసిన కేఎంజె ల్యాండ్ డెవలపర్స్ ఇండియా కంపెనీ**

**-లబోదిబోమంటున్న చిన్న గోల్కొండ మహిళలు**

**శంషాబాద్ మే15,ప్రభాతవార్త :**

శంషాబాద్ మండలం చిన్న గోల్కొడ గ్రామంలో మహిళల వద్ద పొదుపు ఇన్సూరెన్స్ పేరుతో నెల నెల డబ్బులు వసూల్ చేసి కేఎంజ్ ల్యాండ్ డీలర్స్ ఇండియా కంపెనీ చేతులెత్తి వేయడంతో నిరుపేద మహిళలు లభిదిబోమంటూ గ్రామ సర్పంచ్ గుర్రం పద్మావతి అనంతరెడ్డిని ఆశ్రయించారు.కెఎంజీ ల్యాండ్ డెవలపర్స్ ఇండియా కంపెనీ పేరుతో కొంతమంది చిన్న గోల్కొండ గ్రామంలోని నిరుపేద మహిళల వద్ద దాదాపు 11 సంవత్సరాలుగా డబ్బులు వసూలు చేసుకుని చేతులు ఎత్తివేశారు.గ్రామంలోని దాదాపు 100మంది మహిళల వద్ద ప్రతినెల స్థానిక వ్యక్తుల ద్వారా డబ్బులు వసూల్ చేశారు. గ్రామానికి చెందిన బాల్ రెడ్డి ,ప్రమీల ద్వారా గ్రామంలోని మహిళల వద్ద ప్రతి నెల వారి స్థాయిని బట్టి 200నుండి 500 రూపాయల వరకు వసూలు చేశారు.ఐదు సంవత్సరాల తర్వాత మీరు కట్టిన డబ్బులకు రెట్టింపు ఇస్తామని ఈలోపు ఎవరైనా ప్రమాదవశాత్తు కానీ మరే విధంగానైనా మృత్యువాత పడితే వారికి ఇన్సూరెన్స్ వస్తుందని నమ్మించారు.ప్రతి నెల డబ్బులు తీసుకొని రిసిప్ట్ కూడా అందజేశారు.కాగా ఇటీవల గ్రామంలో ఈ గ్రూపులో సభ్యులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులు మరణించిన వారికి నయా పైసా కూడా చెల్లించలేదు.దీనితో అనుమానం వచ్చిన మహిళలు స్థానికంగా ఉండే బాల్ రెడ్డి, ప్రమీల అనే వారిని నలదీశారు.ఈ వివాదం కాస్త పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిన



ప్పటికి పోలీస్ కేసు మాత్రం నమోదు చేయలేదు.ఇరువర్గాలు తాము గ్రామంలో మాట్లాడుకుంటామని తిరిగి వచ్చారు.ఈ విషయం జరిగి దాదాపు రెండున్నర నెలలు కావస్తున్న బాధితులకు డబ్బులు చెల్లించకపోవడంతో సోమవారం తిరిగి గ్రామ సర్పంచ్‌ను ఆశ్రయించారు.తమ వద్ద వసూలు చేసిన డబ్బులతో ఇతర ప్రాంతాల్లో భూములు ఖరీదు చేసినట్లు చెబుతున్నప్పటికి దాని వివరాలు తమకు ఇవ్వడం లేదని విశాఖపట్నంలో భూములు ఖరీదు చేశారని గ్రామంలోని మధ్యవర్తులు బుకాయిస్తున్నట్లు మహిళలు ఆరోపించారు.రెక్క అడితే గాని డొక్కాడని నిరుపేదలైన తమకు న్యాయం చేయాలని సర్పంచ్‌ను కోరారు.కొందరు 11 సంవత్సరాల నుండి ఈ సంస్థలో పొదుపు చేస్తుండగా మరికొందరు ఐదు సంవత్సరాలపై బడి ప్రతి నెల డబ్బులు చెల్లిస్తున్నట్లు వివరించారు.తమకు న్యాయం చేయకుంటే పోలీసులను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**- బూర్గుల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**షాద్‌నగర్, మే 15, (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామ పంచాయతీ పరిధిలో రూ.85 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, 22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక, 30 లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంక్, 20 లక్షలతో స్కూల్ బిల్డింగ్, 12.60 లక్షలతో నిర్మించిన వైకుంఠధామం, 15 లక్షలతో మల్టీ పర్సన్ కమ్యూనిటీ హాల్, 10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు గాను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తరువాత రాష్ట్రంలో ప్రతి పల్లె, ప్రతి పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. బూర్గుల గ్రామం అభివృద్ధి కోసం రూ.2.15కోట్లతో పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడు



రైతు వేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, తదితరులు.

తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వార పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా మిషన్ కాకతీయ ద్వార ప్రతి గ్రామంలో చెరువులకు మరమ్మతులు చేపట్టడం ద్వార నీరు సమృద్ధిగా ఉండి వ్యవసాయానికి అనుకూలంగా మారుతున్నాయని అన్నారు. అదేవిధంగా రైతు వేదికలు ఏర్పాటు చేయడం ద్వార గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటు వ్యవసాయంపై తగు సూచనలు, సలహాలు అందిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలతో గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాలన్ని అభివృద్ధిని సాధించాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విష్ణు,శివాలయంలో ఘనంగా శివలింగం విగ్రహ,ధ్వజ ప్రతిష్ఠ

**-భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తజనం**

**-పాల్గొన్న మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, పలు పార్టీల ప్రముఖ కీలక నాయకులు**

**-ముగిసిన ఆలయ బ్రహ్మోత్సవాలు**



ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో జరిగిన శివలింగ విగ్రహ,ధ్వజస్థంభల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమాదవానంద సరస్వతి స్వామి, రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఆలయ చైర్మన్ నల్ల బుచ్చిరెడ్డి, భక్తజనం



ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పలువురు నాయకులు, ఆలయ చైర్మన్,సభ్యులు, తదితరులు

**శామీర్‌పేట, మే 15, ప్రభాతవార్త**

ఉద్దెమర్రిలో శ్రీవిష్ణు,శివాలయంలో సోమవారం శివలింగం విగ్రహ,ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగ జరిగాయి. శ్రీవిష్ణు,శ్రీశివాలయంలో విగ్రహ,ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగా ఘనంగ నిర్వహించారు. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలో ఉన్న అక్కన్న, మాదన్నలు నిర్మించిన ఆలయం అతి పురాతన రాతి కట్టడ ఆలయం శ్రీవిష్ణు, శ్రీశివుని ఆలయంగా మారి భక్తులకు దర్శనం లభిస్తుంది. ఆలయ చైర్మన్ నల్ల బుచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవాదాయ,ధర్మాదాయ శాఖ చేయూతతో దాతల సహకారంతో విగ్రహ,ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలు ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 11నుంచి 15వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరిగి సోమవారం సాయంత్రంతో ముగిశాయి. శ్రీయతివర భావానంద భారతీ స్వామి వారి శ్రీ యతివర మాధవానంద సరస్వతి స్వామి వార్లచే దివ్య ఆశీస్సులతో విగ్రహ,ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. ఐదు రోజుల నుంచి యజ్ఞహోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. సోమవారం విగ్రహ,ధ్వజస్థంభ ప్రతిష్టల సందర్భంగ రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి విచ్చేసి శ్రీవిష్ణు, శ్రీవేంకటేశ్వరస్వామిని, శ్రీశివున్ని దర్శించుకున్నారు. ఆ తరువాత మాదవానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. అదే విధంగ దీనిలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, ఎంపిపి వి.హారికమురళీగౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి,టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి,జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, వైస్‌ఎంపిపిలు శ్రీనివాస్‌రెడ్డి, ఎల్ల సుజాత, బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, సుధాకర్‌నాయక్, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు వేరువేరుగా విచ్చేసి శ్రీస్వామి వార్లను దర్శించుకున్నారు. వేదపండితులు త్రిగుళ్ల మాధవశర్మ, వారి బృందం, దేవాలయ అర్చకులు,గ్రామ పురోహితులు త్రిగుళ్ల వేంకటేశ్వరశర్మల ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు జరిగాయి. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. దీనిలో వారితో పాటు ఆలయ కమిటీ చైర్మన్ నల్ల బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు ఎం.హరికాంత్‌గౌడ్, ఆర్.అనిల్‌కుమార్, ఎం.శ్రీశైలంయాదవ్, వి.పద్మనాగరాజుయాదవ్, సొసైటీ డైరక్టర్ ఎల్.నర్సింలు గౌడ్, మాజీ డైరక్టర్ ఎస్.శ్రీనివాస్, మేడ్చల్ ఎఎంసి మాజీ చైర్మన్ ఎన్.సుగుణవిష్ణుగౌడ్, గ్రామ పెద్దలు వై.రవీందర్‌రెడ్డి, డి.వెంకటేశ, యు.కృష్ణమూర్తి, ఆగమయ్య, కృష్ణారెడ్డి, పలువురు మండల, గ్రామ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ జీవనశైలిని అలవర్చుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిక్‌జైన్**




రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మిషన్‌లైవ్-లైవ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిక్‌జైన్

**చేవెళ్ల, మే 15, ప్రభాతవార్త**

ప్రజలందరూ పర్యావరణ జీవనశైలిని అలవర్చుకోవాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిక్‌జైన్ సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అద్వర్యంలో మిషన్‌లైవ్-లైవ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిక్‌జైన్ మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం, నిషేదించడం వర్షపు నీరు ఆదా చేయడంను అలవర్చుకోవాలన్నారు. వీలైనంత ఏసీని తక్కువ వాడడం, సైకిలి వాడడం వంటివి చేపట్టాలన్నారు. ప్రజలందరిని పర్యావరణ హిత జీవనశైలి గురించి చైతన్య పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్‌పై దాడి చేసిన యువకుల రిమాండ్

**బోడుప్పల్, మే15 (ప్రభాతవార్త):** ఆర్టీసి బస్సు డ్రైవర్‌పై దాడి చేసి నగదుతో పరారైన యువకులను మేడిపల్లి పోలీసులుఅరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మల్కాజిగిరి డిసిపిడి.జానకి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో వరంగల్ నుండి హైదరాబాదు వైపు వస్తున్న బస్సు యాదగిరి గుట్ట నుండి వస్తున్న ఎర్టిగా వాహనాన్ని తాకిందనేకోపంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యువకులు నారపల్లి వద్ద బస్సును అడ్డగించి టైరులో గాలి తీశారు. బస్సు డ్రైవర్ కం కండక్టర్‌పై దాడి చేసి అతని వద్ద నుండి 13,690 రూపాయలు లాక్కొని పరారయ్యారు. బస్సులోని ప్రయాణికులు వెంటనే పోలీసులకు కారు నెంబరుతోపాటు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన పోలీసులు సికింద్రాబాదు కవాడిగూడ వద్ద దాడికి పాల్పడిన ఏడుగురు యువకులు కొనిదెల సురేష్, పల్ల పవన్, పల్లపు రాజు, పల్లపు ప్రమోద్, సనిపాయ రవి, పల్లపు నవీన్, పి.నవీన్‌లను అదుపులోకి తీసుకున్నా రు. నిందితులంతా నగరంలోని కార్వాన్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. డిసి పి డి.జానకితోపాటు మల్కాజిగిరి ఎసిపి నరేష్‌రెడ్డి, మేడిపల్లి సిఐ గోవర్ధనగిరి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.



నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన దృశ్యం

## వానా కాలం సీజన్‌కు విత్తనాల ధరలు ఖరారు

**వికారాబాద్, మే 15, ప్రభాతవార్త:** వానాకాలం సీజన్ లో రైతులకు సరఫరా చేయవలసిన విత్తనాల ధరల ు తెలంగాణ వితనాబివృద్ధి సంస్థ ఖరారు చేసిందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ కోటిలింగం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులకు అవసరమైన జిలుగు, జ ుము, విత్తనాలపై 65 శాతం రాయితీని ప్రభుత్వమే భరిస్తుందని, మిగితా 35 శాతం రైతు చెల్లించేలా నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రైతు 30 కిలోల జిలుగు బస్తకు రు.843, 40 కిలోల జ నుముకురు.1225 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వరి, కంది, పప్పు ది ుసులు, మొక్కజొన్న, కుసుమ,నువ్వుల విత్తనాలకు రాయితీ లేకుండా పూర్తి ధరతో విక్రయించ ున్నట్లు పేర్కొన్నారు. కొత్త వరి వంగడాలు, తెలంగా ణ రాష్ట్ర వితనాభివృద్ధి సంస్థ రా ున్న వాన కాలం సీజన్‌కు 15 రకాల వరి వంగడాల ు అందుబాటులోకి తీసుకురా ున్నదని తెలిపారు. దొడ్డు,సన్న రకాల కు సంబంధిచిన కొత్త,పాత వంగడాల ు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అన్నదా తలకు 25 కిలోల ప్యాకింగ్ తో విత్తన బస్తాల ు అందిస్తుందని తెలిపారు. ఇందులో ఉమ వంగడం గత సీజన్ ుంచే రాష్ట్రంలో అందుబాటు లోకి వచ్చిం దని తెలిపారు. కే.ఎన్.మ్ 1638 వంగడం ఈ సీజన్ నుండి మార్కెట్లోకి వస్తుందని వెల్లడించారు. పప్పు దినుసుల విత్తనాలు 4 కేజీలలో లభ్యమవుతు న్నట్లు తెలిపారు. రైతుల అవసరాలకు సరిపడా వరి విత్తనాలు సిద్ధంగా ఉ న్నా యని, పచ్చిరొట్ట రాయితీ విత్తనాల ు త్వరగా పంపిణీ కేంద్రాలకు సరఫరా చేస్తా మని తెలిపారు. వరి, మొక్కజొన్న, పప్పు దినుసులు, నువ్వులు తదితర విత్తనాలు నేరుగా డీలర్ గుర్తింపు ఉన్న సొసైటీలు డి.సి.ఎం.ఎస్, అగ్రో సంస్థల ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా కేఎన్ఎమ్ 1638 వరి వంగడం ఇస్తున్నామని, 125 రోజుల్లో దిగుబడి వచ్చే సన్న రకం గింజ పొట్టిగా దొడ్డుగా ఉంటుందని, ప్రయోగాత్మకంగా మంచి ఫలితాలు రావడంతో అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

# ఘట్‌కేసర్‌లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో ఆదివారం రాత్రి హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జరిగింది. హనుమజ్జయంతిని పురస్కరించుకొని స్థానిక భజరంగ్‌దళ్‌సేవా సంస్థ వ్యవస్థాపకులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో యాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ శ్రీపసన్నాంజనేయ స్వామి ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, భజరంగదళ్ సికింద్రాబాద్ సంయోజక్ కొండ శ్రీకాంత్, విశ్వహిందూపరిషత్ రాష్ట్ర సహాయకార్యదర్శి తోట భాను, నాయకులు మహేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా యాత్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులను నిర్వహకులు చంద్రశేఖర్ శాలువాలతో సన్మానించారు. హనుమంతుని, శ్రీరాముని భారీ విగ్రహాలను పట్టణంలో ఊరేగించారు. బ్యాడ్‌మేళాలు, యువకుల నృత్యాలు, జైహనుమాన్, జైశ్రీరామ్ అనే నామస్మరణ మధ్య యాత్ర జరిగింది. శివారెడ్డిగూడ నుంచి ప్రారంభమైన యాత్ర జాతీయరహదారి మీదుగా అంబేద్కర్‌చౌరస్తా, బస్‌టెర్మినల్ తిరిగి అంబేద్కర్ చౌరస్తా ఎదులాబాద్ రోడ్డు మీదుగా ఈశ్వర గ్యాస్ ఎజెన్సీస్ వరకు కొనసాగింది. హనుమాన్ శోభాయాత్రలో మహిళలు పాల్గొని యాత్రకు హారతులతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా భక్తులకు పులిహోర ప్రసాదం, త్రాగునీటి వితరణ చేశారు. పట్టణంలో భారీ కాషాయపు జెండాలను ఏర్పాటు చేశారు. భజరంగదళ్ కార్యకర్తలు భారీ జెండాలను ఉత్సాహంగా ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొంతం రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, బిజెపి గిరిజనమోర్చ జాతీయ కార్యవర్గసభ్యులు నానావత్ బిక్కు నాయక్, రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులు, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, ఆలయ కార్యదర్శి కొంతం నర్సింహ్మారెడ్డి, నాయకులు మెడబొయిన సంజీవ, పొత్కని మల్లికార్జునరాజు, బద్దం కృష్ణారెడ్డి, రొడ్డ యాదగిరి, కె.సుధాకర్, భజరంగదళ్‌సేవాసంస్థ ఉపాధ్యక్షులు దాసబోయిన శ్రావణ్‌కుమార్, గువ్వ ఉదయ్‌కిరణ్, తొల్పునూరి గణేశ్ గౌడ్, కార్యదర్శి లవంగ శ్రీధర్, సహాయ కార్యదర్శులు కొడుపొల్ల నర్సింగ్‌రావు, కావటి మహేందర్‌యాదవ్, మదిరే వెంకటేశ్, ఎదుగని రమేశ్, ఆర్గనైజర్లు గుర్రం గాంధీ, ఎనగంటి సంతోష్, మంత్రి చరణ్, నిమ్మ సదానంద్, గాజుల క్రిష్ణయాదవ్, పిట్ల విజయ్, సార నరేశ్, ఎజ్జల కిరణ్, కుంబోజు శ్రీనివాస్, తోక శ్రీరాం, కాంటేకర్ నవీన్, శశిధర్, రాకేశ్, అరవింద్, గణేశ్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ శోభాయా త్ర సందర్భంగా ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో బండోబస్తు ఏర్పాటు చేశారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయం పనులు పరిశీలన



రేణుక ఎల్లమ్మ దేవాలయ పనులు పరిశీలిస్తున్న దృశ్యం

**శంషాబాద్ మే15,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం వసతి ప్రాంగణాన్ని నూతనంగా నిర్మిస్తున్నారు.ఆలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామనాథ్ ముదిరాజ్ బాధ్యతలు తీసుకున్న తర్వాత పలు అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి.ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని అటు దాతల నుండి ఇటు ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడంలో సఫలీకృతమయ్యారు.రామనాథ్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్మాణ దాత శ్రీదేవి సత్యనారాయణ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రామనాథ్ మాట్లాడుతూ....ఆలయానికి విచ్చేసే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో సత్రాల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆలయ గర్భగుడితో పాటు పరిసరాల్లో శాస్త్రవుప్తంగా మార్పులు చేపట్టడం జరిగిందని వివరించారు.ఆలయ పునర్నిర్మాణంలో భక్తుల వసతి గృహాల నిర్మాణంలో దాతలు షాద్‌నగర్‌కు చెంది శ్రీదేవి సత్యనారాయణ దంపతులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయానికి విచ్చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,స్థానిక ఎంపిటిసి పూసలపాటి యాదయ్య గౌడ్,సర్పంచ్ దేవిక జగన్ గౌడ్ వారిని అభినందించారు. ఆలయ ప్రదాన పూజారి వైదిక రత్న శ్రీశైలం వారి వేదమంత్రాలతో దీవించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ ధర్మకర్తలు సీనియర్ అసిస్టెంట్ మహిపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థమే వంతెన నిర్మాణం

**-బండి గోపాల్ యాదవ్**

**శంషాబాద్ మే15,ప్రభాతవార్త :** వెండికొండ సిద్ధేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నాలాపై నూతన వంతెన నిర్మాణం చేపట్టినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తెలిపారు.సిద్దుల గుట్ట ఆలయానికి వెళ్లే దారిలో ఉన్న కాలువపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు.నిర్మాణంలో నాణ్యతను పాటించాలని ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించే వద్దని సూచించారు.ప్రతిరోజు వందలాది మంది భక్తులు ఈ వంతెన మీదుగా ప్రయాణం చేయాల్సి ఉంటుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో కూడా ఇలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. నాణ్యత లోపం లేకుండా మేలైనా ముడి సరులకు వినియోగించాలని బండి గోపాల్ యాదవ్ సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపిపి జ్యోతి, చైర్మన్ చంద్రశేఖర్**



కందుకూరులో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రతినిధులు

**కందుకూరు, మే 15, ప్రభాతవార్త:**
కందుకూరు మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి జ్యోతిపాండు, పిఏసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్ రైతాంగానికి సూచించారు. సోమవారం పిఎసిఎస్ పాలకవర్గం తో కలిసి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతు వరి, మొక్కజొన్న దాన్యాన్ని కొనుగోలు కేద్రంద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఎగ్రేడు వరి రకం క్వింటాలుకు దర రూ 2060 రూపాయలని, బి గ్రేడు రకం క్వింటాలుకు దర రూ 2040 రూపాయలని, మొక్కజొన్న క్వింటాలుకు రూ 1962 రూపాయల దర ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు దాన్యం విక్రయసమయంలో నిబందనల మేరకు తేమశాతం తక్కువగా ఉండేలా చూడాలని రైతులు తమ దాన్యం సంబందించి స్తానిక వ్యవసాయ శాఖ వారిచేత దృువీకరణ తీసుకుని వారివద్ద టోకేన్ తీసుకుని కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకు రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అర్‌బిఎస్ చేర్మెన్ బిఅర్ క్రిష్ణరాంభూపాల్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులు యస్ శేకర్‌రెడ్డి, యస్ నర్సింహ్మా, జి పర్వతాలు, జి అంజమ్మ, జి వెంకటేష్, కె యశోద, టి జగదీశ్వర్‌రెడ్డి, యస్ పాండురంగారెడ్డి, యం చంద్రు, పి అనంద్, నాయులు పిఎసిఎస్ సిబ్బంది పాల్గోన్నారు.

## నందిగామ పాఠశాలను సందర్శించిన ప్రజాప్రతినిధులు

**-పాఠశాల పనితీరుపై అసంతృప్తి**

**-ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచన**

**నందిగామ మే15,ప్రభాతవార్త :**
పదవ తరగతి ఫలితాల్లో వెనకబడ్డ నందిగామ హైస్కూల్‌ను సోమవారం ఎంపిపి ఎం.ప్రియాంక సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో కలిసి సందర్శించారు.పది ఫలితాల్లో విద్యార్థులు ఫెయిల్ కవడానికి గల కారణాలను అక్కడున్న ఉపాధ్యాయులను ఆరా తీశారు. తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్య బువ్వపెట్టి,సకల మౌలిక వసతులను కల్పించిన ఫలితాల్లో వెనకబడడంపై వారు పాఠశాల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాలలో ఉపాధ్యాయులు భోదించిన పాఠ్యంశాలు అర్థం కకానా ?విద్యార్థులు చదవకనా? ఎందుకు ఇలా జరిగిందని ప్రశ్నించారు.ఇందులో మా తప్పేంటి లేదని,జరిగిన నష్టంపై ఎది ఎమైన భవిష్యత్తులో ఈలాంటివి పునారావృత్తం కావొద్దని జరిగిన నష్టంపై తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఫెలయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వంద శాతం రిజల్ట్ వచ్చేలా కృషి చేయాలని హితువు చెప్పారు. పాఠశాలను సందర్శించిన వారిలో ఎంపిపి వెంట ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,సీనియన్ బిఆర్ఎస్ నాయకులు నెరెళ్ల బాల్ రెడ్డి,ఈశ్వర్,బి.శ్రీనివాస్ రెడ్డి,గ్రామస్థులు,పాల్గొన్నారు.



నందిగామ పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

# నామమాత్రంగా జరుగుతున్న ప్రజావాణి

**-టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి,జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి విమర్శలు**

**-జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రజావాణికి వచ్చిన వారితో కలిసి ఆందోళనకు దిగిన వైనం**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ప్రజావాణి కార్యక్రమంపై ఆందోళన వ్యక్తం చేసిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు, కలెక్టరేట్‌కు వచ్చిన జిల్లాకు చెందిన ప్రజలు



కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో డిఆర్‌ఓ లింగ్యానాయక్‌కు ఫిర్యాదు అందజేసిన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 15, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగ జరుగుతుందని, ప్రజా సమస్యలు పరిష్కారం కావటం లేదని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి విమర్శించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో జరుగుతున్న ప్రజావాణిలో డిఆర్‌ఓ లింగ్యానాయక్ పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు ప్రజల నుంచి తీసుకోవటం జరిగింది. డిఆర్‌ఓతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుంచి సుమారు 122 ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులను స్వీకరించటం జరిగింది. అయితే దీన్ని పరిశీలించిన ఆయన ఆ తరువాత జిల్లా కలెక్టరేట్ ముందు జరుగుతున్న ప్రజావాణి విషయంపై ఆయన పలువురు నాయకులు, జిల్లా ప్రజలతో కలిసి ఆందోళన వ్యక్తం చేసి, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిపై జిల్లా ప్రజలు ఎంతో ఆశతో వచ్చి ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు ఇవ్వాలని వస్తారని అన్నారు. అయితే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్లు లేకుండానే కింది స్థాయి జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించటం వల్ల ప్రయోజనం ఉండటం లేదని ఆయన విమర్శించారు. జిల్లా వ్యాప్తంగ ప్రజావాణిలో ధరఖాస్తులు పరిష్కారం కాకుండ ఉంటున్నాయని ఆయన విమర్శించారు. కలెక్టరేట్‌లో ప్రజావాణి జరుగుతున్న తీరును ఉండి పరిశీలించానని, అధికారుల, అధికార పార్టీ నాయకుల ఉదాసీనతను,నిర్లక్ష్యంపై నిలదీయటం జరిగిందన్నారు. ధరణితో భూ సమస్యలు పెరిగాయని, సమస్యలు పరిష్కారం కావటం లేదని ఆయన విమర్శించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఉంటే ప్రజలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని, జిల్లా అధికారుల స్పందన ఉంటుందని, జిల్లా స్థాయి అధికారులు నిర్వహిస్తే ప్రయోజనం అంతగ ఉండటం లేదని హరివర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. స్పందించకుటే ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతుందని హరివర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమాన్ని పాల్గొని పరిశీలించిన వారిలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపిన వారిలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్, పలువురు నాయకులు, వివిధ నియోజకవర్గాల నుంచి ప్రజావాణి కోసం వచ్చిన వారు పాల్గొన్నారు.

# కార్యదర్శి, సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

**-ప్రజావాణిలో గ్రామస్తుల ఫిర్యాదు**



కొర్రెముల పంచాయతీలో గ్రామ సభ నిర్వహించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శి, సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు.

**ఘట్‌కేసర్ రూరల్, మే 15, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రెములలో గత కొన్ని రోజులుగా పంచాయతీ వారు గ్రామ సభ ఏర్పాటు చేయకుండా, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ కార్యదర్శి, సర్పంచ్‌పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కొర్రెముల పంచాయతీలో ఫిబ్రవరి 9 వ తేదిన గ్రామ సభ ఏర్పాటు చేసి తుతూ మంత్రంగా గ్రామ సభను ముగించారని తిరిగి గ్రామ సభను నిబంధనల ప్రకారం నిర్వహించలేదని కొర్రెముల గ్రామానికి చెందిన పల్లె బాబురావు తదితరులు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో నిర్వహించిన గ్రామ సభలు సైతం గ్రామస్తులకు తెలియపరచకుండా కార్యదర్శి, సర్పంచ్ కుమ్మకై నిర్వహించారని ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాలుగా గ్రామ సభలో ప్రజా అవసరాలపై చర్చించకుండానే గ్రామసభలు ముగించినట్లు తెలిపారు. హరితహారం, పారిశుద్ధ్యం వంటి అంశాలపై పట్టింపులేకుండా వ్యవహారించడం, గ్రామంలోని సమస్యలపై ప్రశ్నించిన వ్యక్తులపై గ్రామ సర్పంచ్ కక్షసాధింపులకు పాల్పడుతూ అట్టివారు నివాసం ఉండే ఇంటివైపు చెత్తను సేకరించకుండా ఉండటం, తాగునీటి సరఫరాను నిలుపుదల చేయడం వంటి ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి గత మూడు సంవత్సరాలకు పైగా ఒకేచోట విధులు నిర్వహిస్తూ రోజువారి పనిదినాలలో కార్యాలయానికి రాకుండా వ్యవహారించడం, ప్రజలు సమస్యలపై ఫోన్‌లో ఫిర్యాదు చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, గ్రామంలో పర్యటించిన దాఖాలాలు లేవని తెలిపారు. విధి నిర్వహిణలో ఉన్నట్లు పోటోలు తీసి ఉన్నతాధికారులకు పంపడం మినహా క్షేత్రస్థాయిలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. జరిగిన గ్రామ సభల్లో సమస్యలు సర్పంచ్‌కు తెలిపితే తాను పంచాయతీ అభివృద్ధి కొరకు చేసిన 25 లక్షల రూపాయలు స్వంత డబ్బులు ఖర్చు పెట్టిన సీఎం కేసీఆర్ మంజూరు చేయడం లేదని, చేసిన పనికి బిల్లులు మంజూరు కావడం లేదని పొంతన లేని సమాధానాలు చెప్పి సమస్యలనుండి తప్పించుకుంటున్నట్లు తెలిపారు. సకాలంలో గ్రామ సభ ఏర్పాటు చేయకుండా తమ విధుల పట్ల తీవ్ర నిర్లక్షవైఖరి ప్రదర్శిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పల్లె బాబురావు గౌడ్, బి. జ్ఞానేశ్వర్, మహేశ్, జి. లక్ష్మయ్య, జంగయ్య తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## కనుల పండవగా పాదపూజ

**ఆమనగల్లు, మే15, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం అయ్యసాగరం అటవీ క్షేత్రంలో సోమవారం నిర్వహించిన పాదపూజ కన్నుల పండువగా జరిగింది. తల్లిదండ్రులు, గురువులకు పాదపూజ చేసి చిన్నారులు వందనం సమర్పించారు. అయ్యసాగరం అటవీ క్షేత్రంలో ఐక్యత ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారులకు సంగీత నృత్య శిక్షణ వేసవి శిబిరం నిర్వహిస్తున్నది. అందులో భాగంగానే శిబిరంలో పాదపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు బట్టు నర్సిరెడ్డి, పాపిశెట్టి రాము, ఖానాపూర్ ప్రధానోపాధ్యాయుడు శంకర్, శృతిలయ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దార్ల చిత్తరంజన్ సమక్షంలో ఐక్యత ఫౌండేషన్ ఎక్జిక్యూటీవ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. గురువుల సమక్షంలో చిన్నారులు యోగా భంగిమలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. సహజ ఆనంద యోగ గురువు రమేశ్ గురూజీ సమక్షంలో చిన్నారులు వారి తల్లిదండ్రులు, గురువులకు కాళ్ళు కడిగి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి వందనం సమర్పించారు. తల్లిదండ్రులను గౌరవించడం కన్నబిడ్డల బాధ్యతగా వారు ఉపదేశించారు. పాదపూజ కార్యక్రమం ఆద్యాంతం కన్నుల పండువగా జరిగింది. తల్లిదండ్రులు, ముఖ్య అతిథులు, చిన్నారులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో శిక్షణ శిబిరం సందడి నెలకొని పండుగ వాతావరణం నెలకొన్నది. కార్యక్రమానికి తరలివచ్చిన వారికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో బైరాపూర్ ఉపసర్పంచ్ రమేశ్‌గౌడ్, మాజీ సర్పంచు రచ్చ శ్రీరాములు, అకాడమీ సలహాదారులు వల్లభదాసు తిరుపతయ్యగౌడ్, రామాచారి, సభ్యులు ధనలక్ష్మి, కవిత, వెంకటేశ్, సంతోష్, రజిత, పద్మ, కిషోర్, అభినవ్‌రెడ్డి, సుక్క జీవన్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



అయ్యసాగరం అటవీక్షేత్రంలో తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న చిన్నారులు

## ఆర్.బి నగర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



కంటి వెలుగును ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**శంషాబాద్ మే15,ప్రభాతవార్త :**
శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆర్.బి నగర్ 25వ.వార్డులో కౌన్సిలర్ దేవరంపల్లి పుష్పలత బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్‌తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు.ప్రతి ఒక్కరూ కంటి వైద్యశిబిరానినన సద్వినియోగం చేసుకోవాలని కంటి సమస్యలకు శాశ్వతంగా దూరం చేసుకోవాలని సూచించారు.స్థానిక కౌన్సిలర్ దేవరాపల్లి పుష్పలత బుచ్చిరెడినడ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజలకు కంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం కోసం వీధివీధినా ఉచిత కంటి పరీక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.ఆర్.బినగర్ కాలనీవాసులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య,కౌన్సిలర్ కోనమోల్ల భారతమ్మ నరసింహ,కో ఆప్షన్ మెంబర్ సంతోష ప్రభాకర్,స్థానిక నాయకులు శ్రీనివాస్,కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేందర్ గౌడ్,మాజీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి,యుఎస్ రాములు,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.







## మృతిచెందిన గౌడ సంఘం సభ్యుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఘట్‌కేసర్, మే 14, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గౌడసంఘం సభ్యుడు వేముల శ్రీరాములుగౌడ్ కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. ఘణాపూర్ గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వేముల లక్ష్మయ్యగౌడ్‌తో పాటు పలువురు సంఘం నాయకులు సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి సంఘం నుంచి రూ.5,000లు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, సంఘం ఉపాధ్యక్షులు వేముల రంగయ్యగౌడ్, కోశాధికారి వేముల రమేశ్‌గౌడ్, డైరక్టర్ మడ్డి సుధాకర్‌గౌడ్, మాజీ అధ్యక్షులు తాటికొండ మల్లేశ్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, సంఘం సభ్యులు వేముల మహేశ్వర్‌గౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, వేముల మల్లికార్జున్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



మృతుని భార్యకు ఆర్థికసాయం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు



## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**-మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్**



తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి చేతుల మీదగా సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను అందుకుంటున్న కోట్‌పల్లి వాసులు

**కోట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త :**
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. సోమవారం నాడు తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి గారి చేతుల మీదుగా కోట్‌పల్లి మండలానికి చెందిన సంజుకుమార్ కు రూ,24000,మరియు లింగంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌లకు రూ,100000,రూపాయల చెక్కులు తాండూర్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. పేద ప్రజలు అనారోగ్యం కారణంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖర్చు చేసిన డబ్బులు తిరిగి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇచ్చి వారికి ఆర్థికంగా చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు, తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల కోసం మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కేసీఆర్‌కే దక్కుతుందన్నారు, ఈ కార్యక్రమంలో కోట్‌పల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, లింగంపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు అనంతరెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మల్లారెడ్డి ట్రస్టు సాయం



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఇద్దరి కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ఆర్థికసాయం చేశారు. చౌదరిగూడకు చెందిన దోటి నరసమ్మ, వెంకటాద్రిటౌన్‌షిప్‌పేజ్-1కు చెందిన అప్పారావులు మృతిచెందగా మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5,000లు చొప్పున పదివేల రుపాయలను ఇరువురి కుటుంబాలను పరామర్శించి అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి నిరుడి రామారావు, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, గ్రామబీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగం యాదవ్, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి ట్రస్టు ప్రతినిధి వేణుగోవిందుడు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో శేఖర్‌గౌడ్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శేఖర్‌గౌడ్

**యాచారం, మే 15 ప్రభాతవార్త**
యాచారం మండల పరిధిలోని గునగల్ గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో బడుగు బలహీనవర్గాల నాయకులు ఈసీ శేఖర్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుబిక్షంగా ఉండాలన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ వైస్‌ఎంపిపి రామ కృష్ణ యాదవ్,మాజీ డైరెక్టర్ లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి పరామర్శ

**ఆమనగల్లు, మే15, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుడు వస్పుల జంగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఠాకూర్ బాలాజీసింగ్ సోమవారం జంగయ్యను ఆమనగల్లు పట్టణంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. బాధితున్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. జంగయ్య త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూసలి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## రైతు ఆర్థికంగా ఎదిగితేనే దేశం అభివృద్ధి : ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, మే 15, (ప్రభాతవార్త) :**
అరుగాలం శ్రమించిన రైతు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రమైన దేశమైన అభివృద్ధి చెందుతుందని, అందుకే ప్రతి రైతుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలవాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం పీఏసీఎస్ షాద్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగో లు కేంద్రాలను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రైతులు పండించిన పంటలను మధ్య వర్తుల ప్రమేయంతో కనీస మద్దతు ధర లేకుండా అమ్ముకోవడంతో చాలా నష్టపో తున్నారని అలా జరగకుండా ప్రభుత్వమే కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ స్థాయిలో అది. కారులు పర్యాటించి రైతులు నష్టపోకుండా వారికి సరియైన అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రైతు ఆర్థికంగా ఎదిగితేనే రాష్ట్రమైనా, దేశమైనా బాగుంటుందని అన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన రైతు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహకార కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సంస్థ చైర్మన్ రాజావరప్రసాద్, సింగిల్ విండో ఛైర్మన్ బక్కన్నయాదవ్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడీ రాజారత్నం, వ్యవసాయ అధికారులు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

## నూతన సిసి రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**ధారుర్ మే15 ,ప్రభాతవార్త :**
గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.ధారుర్ మండలంలోని అంతారం ,మోమిన్ కలాన్,మోమిన్ ఖుర్ద్,రాజాపూర్,నాగారం పిసిఎం తండా,గురు దొడ్ల ,దోర్నాల్,దోర్నాల తండా,అంపల్లి ,కుమ్మరిపల్లి,మైలారం,తరిగోపుల,నాసంపల్లి గ్రామాల్లో 2.53 కోట్లతో నిధులతో నూతన వేసిన సిసి రోడ్లను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ....తెలంగాణలో సిఎం కెసిఆర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు.గత ప్రభుత్వాలు చేయని ఎన్నో పనులు ఇప్పుడు చేపడుతున్నామని చేయడం కంటే అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్ సూచనల మేరకు అభివృద్ధి,సంక్షేమ కోసం నిరంతరం ప్రజలతోనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ధారుర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి రాజు గుప్తా,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,మండల యూత్ అధ్యక్షుడు ,జైపాల్ రెడ్డి,పార్టీ నాయకులు ,కార్యకర్తలు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి,కాంగ్రెస్ కార్యకర్తలు**

ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో సోమవారం దారూర్ మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నవాజ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మోమిన్ కర్దు గ్రామానికి చెందిన ధారూర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సిహెచ్ అక్షయ్,యువ నాయకులు ,ఆనంద్,నవీన్‌లు,బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు,నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.



మోమిన్ కలన్ గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనంద్

## స్వరాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా తయారైంది

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



బైక్ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పోలీసు వ్యవస్థ ఎంతో పటిష్టంగా తయారైందని, సామాజిక సమస్యల ు పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతుందని, ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా నివారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ, హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సురక్షితంగా ఉండాలంటే తప్పనిసరిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున యువత వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. వేగం కంటే ముందు మనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల ు గుర్తు చేసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ట్రాఫిక్ నిబంధనల ు పాటిస్తూ పోలీసులకు సహకరించి వాహన దారుల ప్రాణాల ు కాపాడుకోవాలని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తే 90 శాతం సురక్షితంగా ఉండగలుగుతామని అన్నారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని అన్నారు. ఎక్కువ ప్రమాదాలు సాయంత్రం 6 గంటల ుండి 9 గంటల సమయంలో జరుగుతాయని, దీనికి ముఖ్య కారణం డ్రంక్ అండ్ డ్రైవ్ అని అన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టి నియంత్రించడం జరుగుతుందన్నారు. 64 శాతం ప్రమాదాలు ఎక్కువగా టూ వీలర్స్ నడిపే వారివే ఉంటున్నందున, ఇప్పటి నుంచి ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఉండాలన్నారు. పోలీసులు తనిఖీ చేసేటప్పుడు వారికి సహకరించాలని సూచించారు. జిల్లాలో 70 శాతం మంది టూ వీలర్లు హెల్మెట్ ఉన్నప్పటికిని వినియోగించుకోవడంలేదని తెలిపారు. జిల్లాలో 31 బ్లాక్ పాయింట్స్ గుర్తించడం జరిగిందని, ప్రమాదాలు జరగకుండా ఇప్పటివరకు 176 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జాగృతం చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాలలో 20 నుండి 40 సంవత్సరాల యువకులేనని, దీనికి ముఖ్య కారణం డ్రంక్ అండ్ డ్రైవ్ అని అన్నారు. ప్రమాదాలు తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ కార్యాలయం ుండి స త్య భారతి ఫంక్షన్ హాల్ వరకు పోలీసులు నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోలీస్ కళాబృందలచే ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మేఘన, ఆర్ అండ్ బి డిఈ శ్రీధర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లా గ్రాడ్యుయెట్ల నుండి దరఖాస్తులు స్వీకరణ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
2023-24 సంవత్సరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందుటకు వికారాబాద్ జిల్లాకు చెందిన బిసి కులముకు చెందిన లా గ్రాడ్యుయెట్ల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ....ఏ ఫ్యాకల్టీలో అయిన డిగ్రీ హోల్డర్ మరియు గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుండి లా కోర్స్ లా డిగ్రీ పొంది ఉండాలని జూలై 2022 నాటికి 23 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోబడి ఉండవలేను అభ్యర్థి తల్లిదండ్రులు సంరక్షకుని ఆదాయం గ్రామీణ ప్రాంతము వారికి రూ.లక్ష 50 వేలు ,పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలు కు మించరాదని అభ్యర్థి గతంలో ఇటివంటి సౌకర్యము వినియోగించుకొని ఉండరాదని పేర్కొన్నారు.బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకొని ఉండాలి. ఎంపిక అభ్యర్థులు 3 సంవత్సరాలు అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందాలి ఈమూడు సంవత్సరాలకు ఆర్థిక సహాయం కల్పించనున్నట్లు తెలిపారు.శిక్షణ పొందు కాలంలో నెలకు రూ.1000ల చొప్పున స్టైఫండ్ చెల్లించబడును,అడ్వకేట్‌గా ఎన్రోల్మెంట్ ఫీజ్ రూ.585 చెల్లింబడును,లా పుస్తకములు ఫర్నిచర్ కొనుగోలుకు రూ.3వేలు చెల్లిస్తారని ఎంపిక చేయబడు అభ్యర్థుల సంఖ్య మొత్తం 4 ఎంపిక చేయబడిన అభ్యర్థులు శిక్షణ కొరకు జిల్లా న్యాయ స్థానంలో ని ప్రభుత్వ న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యుటర్‌కు అనుబంధం చేయబడును అని పేర్కొన్నారు.అభ్యర్థులు నిర్ణిత ప్రోఫార్మా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ దరఖాస్తులు జిల్లా బిసి అభివృద్ధి అధికారి వికారాబాద్ జిల్లా కార్యాలయం సెకండ్ ఫ్లోర్ రూమ్ ఎస్7లో అనెల 16 నుండి పొందవచ్చును పూర్తి చేసిన దరఖాస్తులతో పాటు అభ్యర్థి పాస్ పోర్ట్ ఫోటో,ఆధార్ కార్డు జిరాక్స్ స్థానిక కుల,ఆదయ ధృవీకరణ పత్రములు ఈనెల 30లోగా జిల్లా బిసి అభివృద్ధి అధికారి,కార్యాలయం వికారాబాద్ సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం వికారాబాద్ 2వ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్7లో అందజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన

**- రూ.20లక్షల ఎన్ఆర్జిఎస్ నిధులతో భవన నిర్మాణం ప్రారంభం**



గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ మే15,ప్రభాతవార్త :** పెద్దతుప్పర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం శంకుస్థాపన చేశారు.స్థానిక సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రకాష్ గౌడ్‌తో పాటు ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,జడ్పిటిసి తన్విరాజు ముదిరాజ్ ,వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్ హాజరైయ్యారు. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలు తీర్చడానికి గ్రామపంచాయతీ కార్యాలయాల అవసరం ఎంతో ఉంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రజలకు ఇచ్చిన అవసరం వచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది గ్రామపంచాయతీ కార్యాలయం అక్కడ ఉండే సర్పంచ్ ,పంచాయతీ సభ్యులు కార్యదర్శికి కావలసిన కనీస వసతులతో కార్యాలయాన్ని నిర్మించాలని సూచించారు.సర్పంచ్ చిటికెల వెంకటయ్య మాట్లాడుతూ...ఎన్ఆర్ఐజి నిధుల ద్వారా నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.పంచాయతీ సమావేశాలు గ్రామసభలు ఇతర కార్యక్రమాలను నిర్వహించడానికి అనువైన సౌకర్యాలతో నూతన భవనాన్ని రూపొందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో అధికారులు ఉప సర్పంచ్ వెంకటయ్య,గ్రామపంచాయతీ సభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## అధికారులు, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్**



జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న కౌన్సిలర్

**తాండూరు, మే 15, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో షెడ్లను కూల్చేసి స్క్రాప్‌ను అమ్ముకున్న మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డిఈ, కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. పట్టణంలోని రైతు బజార్‌లో రూ.7.50కోట్లతో నూతనంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చేపట్టాల్సి ఉండగా ఆ పనులను మున్సిపాల్టీకి అప్పగించారు. మున్సిపల్ పర్యవేక్షణలో పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో టెండర్లను పూర్తి చేశారు. నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్ నిర్మాణ స్థలంలో ఉన్న గోదాంలను కూల్చివేశారు. అయితే, గోదాంలకు సంబంధించి పైకప్పు రేకులను, ఇనుప రాడ్లను, ఇనుప చువ్వలను ఎలాంటి టెండర్ నోటీసు లేకుండా అధికారులు, కాంట్రాక్టర్ ఇద్దరు కుమ్మక్కై వ్యర్థాలను విక్రయించారని, వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి

**యాలాల మే 15,ప్రభాతవార్త :**
రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని యాలాల పిఎసిఎస్ చైర్మన్ గుర్రాల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యాలాల మండలంలోని సంగెంఖుర్ధు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన సమావేశంలో సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరిని మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ సర్కార్ అని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో చివరి గింజ వరకూ రైతుల నుంచి కొనడం జరుగుతోందన్నారు.రైతులు ప్రయివేటుగా ధాన్యాన్ని అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత అనంతయ్యముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనంతయ్య ముదిరాజ్,పిఎసిఎస్ ఇంచార్జ్ సిఇఒ వేణు,సిబ్బంది మల్లేశం,వెంకట్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**- డిఎస్పీ శేఖర్‌గౌడ్**

**తాండూరు, మే 15, ప్రభాతవార్త :**
విద్యార్థుల కోసం ఉచిత వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ అన్నారు. వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ది అహ్లే సున్నత్ వాల్ జమాత్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో తాండూరు పట్టణంలోని గొల్లచెరువులోని అప్పర్ ప్రైమరీ ఉర్దూమీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి విద్యా శిబిరాన్ని డిఎస్పీ శేఖర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం ఉచిత వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి రోజు ఉదయం 8-30గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు ఉచిత బోధన నిర్వహించడం జరుగుతందని తెలిపారు. విద్యార్థులకు ఉర్దూ, ఇంగ్లీష్, గణితం, సైన్స్ బోధించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అజ్మీర్ ఖాన్, జాహెద్ ఫజల్, ఎండి ఖుద్దూస్, ఎండి ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



డిఎస్పీని సన్మానిస్తున్న ప్రతినిధులు



యాలాలలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా



వాలిబాల్ ఆడుతున్న క్రీడాకారులు



ఆటల పోటీలలో ఎంపిపి అనుసూయ,జడ్పిటిసి నాగిరెడ్డి



క్రీడా పోటీల ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్‌చెర్మెన్

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలు

**యాలాల మండలంలో...**

**యాలాల మే 15,ప్రభాతవార్త :** సోమవారం యాలాల మండల పరిసత్ అధ్యక్షులు తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా సిఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించారు.సోమవారం నుంచి బుదవారం వరకు కొనసాగే ఈ పోటీల్లో వాలీబాల్, కబడ్డి, ఖోఖో,అథ్లేటిక్,పట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నారు. సోమవారం యాలాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు జరిగాయి.హాజరైన ఎంపిపి క్రీడలను ప్రారంభించారు.క్రీడలతో గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో,విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెళికితీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ ఆటల పోటీల్లో యువకులు, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుధాకర్‌రెడ్డి, ఎంపిడిఒ పుష్పలత,కో అప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా,పిఇటీలు విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్, మే 15, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని కలిగిస్తాయని వైస్ యంపిపి మధులతశ్రీనివాస్ అన్నారు.సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటిలను వైస్ యంపిపి మధులత ప్రారంభించారు.ఈ సందర్బంగా మధులత మాట్లాడుతూ క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. అంతేగాకుండా క్రీడలు స్నేహసంబంధాలను బలపరుస్తాయని అన్నారు. యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ సిఎం కప్ క్రీడా పోటీలకు 20 జట్లు ధరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. మంగళవారం ఫైనల్ పోటిలు నిర్వహించి బుదవారం బహుమతులు ప్రధానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి వెంకటయ్యగౌడ్, పీఈటీలు పాల్గొన్నారు

**దోమ మండలంలో..**

**దోమ.మే 15 ప్రభాతవార్త :** ఆటల పోటీలలో పాల్గొని ముఖ్యమంత్రి కప్ గెలుచుకోవాలని దోమ మండల పరిషత్ అధ్యక్షురాలు అనుసూయ,జడ్పిటిసి నాగిరెడ్డి అన్నారు .సోమవారం నాడు దోమ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో సిఎం కప్ ఆటపోటీలను ప్రారంబించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని అన్నారు.ఈ కార్యక్రమములో యంపిడివో జయరాం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి,వైస్‌యంపిపి మల్లేశం,మండల రైతుసమన్వయ అధ్యక్షులు బి.లక్ష్మయ్య,దోమ యంపిటిసి అనిత యాదయ్య,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బంగ్ల యాదయ్య, యంయివో హరిశ్చందర్,పాఠశాల చైర్మెన్ జ్యోతిప్రదానోపాద్యాయులు,వ్యాయామఉపాద్యాయులు,పాల్గొన్నారు.

**కొడంగల్ మండలంలో..**

**కొడంగల్,మే 15ప్రభాతవార్త :** క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని మున్సిపల్ వైస్‌చెర్మెన్ ఉషారాజేందర్ అన్నారు.కొడంగల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న సీఎం కప్ 2023 క్రీడ పోటీలను మున్సిపల్‌వైస్ చెర్మెన్ ఉషారాజేందర్ జెండా ఊపి ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడల్లో క్రీడాకారులు పాల్గొని జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో రాణించాలని అన్నారు.పోటీల్లో కబాడీ,వాలీబాల్,కోకో,ఫుట్‌బాల్,అర్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పాండు తెలిపారు.క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు.అనంతరం ఎంపీడీఓ పాండు,ఎంఈఓ రాంరెడ్డి,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి క్రీడలను ప్రారంబించారు.ఈ సందర్బంగా మొదటిరోజు మంగళవారం ఉత్సాహభరితంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో హస్నాబాద్,కొడంగల్ జట్లు తలపడ్డాయి.కార్య క్రమంలో మిఠాయిరాజేందర్ పాల్గొన్నారు.